**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**ప్రచురణార్థం/ప్రసారార్థం :** **విజయవాడ,**

**తేది : 07 జూన్, 2022.**

10వ తరగతి విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఫెయిల్ అవ్వటం పట్ల సిపిఎం రాష్ట్ర కమిటీ ఆందోళన వ్యక్తం చేస్తున్నది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని సిపిఐ(ఎం) కోరుతున్నది.

ఈ సంవత్సరం వివిధ కారణాలతో విద్యార్థులు బాగా డిస్టర్బ్ అయ్యారు. కరోనా ఒకవైపు, సకాలంలో స్కూళ్ళు తెరుచుకోకపోవటం, తగినంత మంది ఉపాధ్యాయులు లేకపోవడం, సిలబస్ పూర్తి కాకపోవడం, అన్నిటికన్నా మించి పరీక్ష పేపర్ లీక్‌లతో విద్యార్థులు ఆందోళనకు గురయ్యారు. దీని ప్రభావం ఫలితాల మీద కనిపిస్తుంది. ఈ పరిస్థితికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి.

మేధావులు, విద్యావేత్తలు, విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలతో ఈ ఫలితాలు, వాటికి గల కారణాల గురించి చర్చించి భవిష్యత్తులో ఇలా జరుగకుండా రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని సిపిఐ(ఎం) కోరుతున్నది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి